9 వరకు ధరణి స్పెషల్ డ్రైవ్

వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 1: రైతుల భూములకు సంబంధించి ధరణి స్పెషల్ డ్రైవ్ ఈ నెల ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు కొనసాగుతుందని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ధరణి మాడ్యూల్స్‌ను పూర్తి చేసేలా రెవెన్యూ శాఖ చర్యలు తీసుకుంటున్నదన్నారు. అదేవిధంగా వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దని.. ఎంపీడీవోలు, ఎంపీవోలను స్పెషల్ అధికారులుగా నియమించామన్నారు.

సీసీ రోడ్ల పనులను పెండింగ్‌లో ఉంచొద్దు

జిల్లాలో మంజూరైన సీసీ రోడ్ల పనులను పెండింగ్‌లో ఉంచకుండా మార్చి 15లోగా పూర్తి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సీసీ రోడ్ల పనులకు ప్రతిరోజూ టార్గెట్ పెట్టుకుని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాలవారీగా సీసీ రోడ్ల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఎఫ్‌టీవో జనరేట్ చేస్తూ గ్రామాల్లో లేబర్ సమావేశాలు నిర్వహించి..లేబర్‌ను మొబిలైజ్ చేస్తూ గ్రామస్తులకు ఉపయోగపడే పనులు చేయించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఉమేశ్, శ్రీరాములు, డీఈలు, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడంగల్, మార్చి 1: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇనాయత్‌ఖాన్ ఇంట్లో గత శుక్రవారం విద్యుత్ ప్రమాదం సంభవించి ఆర్థికంగా నష్టపోయాడు. దీంతో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఆ కుటుంబానికి తనవంతు సాయంగా శుక్రవారం రూ. 10వేలు అందజేశారు. చైర్మన్ అందించిన నగదును పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాముతో పాటు పట్టణ మైనారిటీ అధ్యక్షుడు మహీద్ బాదితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తలారీ శేఖర్, సిరాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రిమాండ్

తాండూరు, మార్చి 1: డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు శుక్రవారం తాండూరు కోర్టులో ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు తాండూరు పట్టణ సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. తాండూరుకు చెందిన నరేందర్, నరేశ్, ఉషప్పలకు రూ. వెయ్యి జరిమానతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. లైసెన్స్ లేనిది వాహనాలు నడపకూడదని సూచించారు.

ఎస్సీ వర్గీకరణను సాధించి తీరుతాం

పెద్దేముల్, మార్చి 1 : మాదిగ అమరవీరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణను సాధించి తీరుతామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల హక్కులు, ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారు చేసిన పోరాటం వృథా కాలేదని, త్వరలోనే ఎస్సీ వర్గీకరణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెద్దేముల్ మాజీ వార్డు సభ్యుడు నర్సింహులు, రత్నప్ప, రాంచంద్రి, పురుషప్ప తదితరులు పాల్గొన్నారు

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు

• త్వరలో ఫుడ్ ప్రాసెసింగ్‌యూనిట్ • బీఆర్ఎస్ తాండూరు నియోజకర్గ మహిళా కన్వీనర్ శకుంతలా దేశ్‌పాండే

విలేకరులతో మాట్లాడుతున్న శకుంతలా దేశ్‌పాండే

తాండూరు రూరల్, మార్చి 1: తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రోత్సాహంతో 'రోహితన్న మహిళా చేయూత' ఆధ్వర్యంలో నియోజకర్గంలో 365 మంది మహిళలకు వివిధ రంగాల్లో వృత్తి శిక్షణ కార్య క్రమాలు నిర్వహించినట్లు నియోజకర్గ బీఆర్ఎస్ మహిళా విభాగం కన్వీనర్ శకుంతలా దేశ్‌పాండే తెలిపారు. శుక్రవారం మండలంలోని గౌతాపూర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అపర్ణ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గతంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ పై శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేశారు. నియోజకర్గంలోని బషీరాబాద్‌లో 120 మందికి, యాలాలలో 20 మందికి, పెద్దేముల్‌లో 40 మందికి, కోటపల్లిలో 60 మందికి, తాండూరు మండలంలో 65 మందికి శిక్షణ పూర్తి చేశా మన్నారు. ముందుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో శిక్షణ పూర్తి చేసిన మహిళల కోసం ఒక యూనిట్‌ను మార్చి 8వ తేదీన గౌతాపూర్‌లో ప్రారంభిస్తామన్నారు. దశలవారీగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ వాటికి కూడా యూనిట్లు నెలకొల్పేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

ఫుడ్‌ప్రాసెసింగ్‌లో అప్పాల తయారీ, పొడులు వంటివి తయారు చేస్తామన్నారు. దీని ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందవచ్చని తెలి పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పల్స్‌పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కులకచర్ల, మార్చి 1 : కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కులకచర్ల వైద్యాధికారులు వాజీహుద్దీన్, మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. ఈ నెల 3న ఆయా మండలాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రెండు మండలాల్లో కలిపి 0 నుంచి 5 ఏండ్ల లోపు చిన్నారులు 5001మంది ఉన్నట్లు తెలిపారు. వీరి కోసం 360 వాయిల్స్, 7200 డోసులు, 60 వ్యాక్సిన్ క్యారియర్లు, 240 ఐస్ ప్యాక్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 55 పోలియో కేంద్రాల ద్వారా 110టీమ్స్, 220మంది సిబ్బందిని, 5రూట్ సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. అలాగే ఒక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 15 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించామన్నారు. వాటిలో ఇటుక బట్టీలు, వాహనాలు వెళ్లని ప్రాంతాలు, తండాల్లోని పిల్లలకు మొబైల్ టీమ్ ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఒక ట్రాన్సిట్ పాయింట్‌ను ఏర్పాటు చేసి బస్టాండ్‌లో సిబ్బందిని అందుబాటులో ఉంచి అక్కడికి వచ్చే ప్రయాణికులతో పాటు ఉండే చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు, కులసంఘాలు, రాజకీయ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

కనులపండువగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, జడ్పీటీసీలు హరిప్రియ, మేఘమాల

పరిగి, మార్చి 1: పరిగి పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యా ణోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 4.30గంటలకు అగ్నిగుండం, స్వామి వార్ల ఊరేగింపు, ఉదయం 10.54 గంటలకు స్వాతి నక్షత్రయుక్త అభిజిత్ లగ్నమున శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. అగ్నిగుండం కార్యక్రమంలో భక్తులు పాల్గొని నిప్పులపై నుంచి నడిచారు. అనంతరం ఆలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధులగుండా స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పరిగి, పూడూరు జడ్పీటీసీలు బి.హరిప్రియ, మలిపెద్ది మేఘమాల, మాజీ జడ్పీటీసీ ఎస్పీ బాబయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు సూచనలిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, మార్చి 1: పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి ధరణి సమస్యల పరిష్కారంపై పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ధరణి పోర్టల్‌కు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి ఆమోదయోగ్యంగా ఉన్న ప్రతి దరఖాస్తును క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల 9వ తేదీ వరకు ఉన్న అన్ని ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్, శివకుమార్‌లతో పాటు సిబ్బంది శృతి, రాంరెడ్డి, రాంచందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జేబు దొంగల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాండూరు, మార్చి 1: తాండూరు బస్‌స్టేషన్‌లో ఫిబ్రవరి 16న చించోల్కికి చెందిన నాగప్ప జేబులోంచి రూ.49000 మాయం చేసిన దొంగలను శుక్రవారం తాండూరు పోలీసులు పట్టుకున్నారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించోల్కికి చెందిన నారా నాగప్ప ఫిబ్రవరి 16వ తేదీ తాండూరు బస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్‌కు వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తు లు రూ.49 వేలు కొట్టేశారు. వెంటనే తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. అనుమానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లాకు చెందిన వానర్చే చంద్రయ్య, వానర్చే భద్రయ్యలను అదుపులోకి తీసుకుని విచారించడంతో తామే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి దగ్గర ఉన్న డబ్బులను స్వాదినం చేసుకుని కేసు నమోదు చేశారు. దొంగతనం కేసును చాకచక్యంతో ఛేదించిన పోలీస్ సిబ్బంది అంజద్, శివ, షబీల్, సాయప్పలను పోలీస్ అధికారులు అభినందించారు. మీడియా సమావేశంలో తాండూరు పట్టణ సీఐ సంతోశ్ కుమా ర్, ఎస్సై కాశీనాథ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెద్దేముల్, మార్చి 1: మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం హన్మాపూర్ ఎంపీటీసీ లొంక నీలు నర్సింహులు ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఆ నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సింహులు, నాయకులు రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సూరప్ప, శ్రీనివాస్ రెడ్డి, లొంక రాములు, వినోద్, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి బోనాలు..

మర్పల్లి, మార్చి 1: మండలంలోని కోటమర్పల్లి గ్రామంలో రెండు రోజులుగా శ్రీ రేణుకా ఎల్లమ్మ, పరశురాముల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహిళలు బోనాలతో ఉరేగింపు నిర్వహించి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల తనిఖీ



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

వికారాబాద్, మార్చి 1 : మోమిన్‌పేట మండలం వెల్‌చాల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం డీఆర్‌డీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని, నీటిని వెంట తెచ్చుకోవాలని తెలిపారు. కూలీ రేట్ రూ.272లు పొందాలంటే నిర్ణీత కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న శిక్షణా ఫౌండేషన్ డైరెక్టర్ రమ

కులకచర్ల, మార్చి1 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ కాంప్లెక్స్‌లో శిక్షణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 8 పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ తెలంగాణ సీనియర్ డైరెక్టర్ రమ మాట్లాడు తూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్విజ్ పోటీల అనంతరం విజేతలకు ప్రశం సా పత్రాలను అందజేశారు. ఈ పోటీలను ఐదు రౌండ్లలో నిర్వహించారు. దాస్యనాయక్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. కార్యక్రమంలో ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, శిక్షణా ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ కాశీనాథ్, ఫౌండేషన్ మెంటర్లు నాగరాజు, రాములు, నవీన్, రమేశ్, భ్రమరాంబ, మంజుల, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

ఫిర్యాదు దారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

బషీరాబాద్, మార్చి1: ప్రభుత్వ ఆదేశాల మేరకు ధరణి సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నట్లు బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేశ్ తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొర్విచేడ్, రెడ్డిఘణపూర్ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ధరణి సమస్యలపై ఫిర్యాదు చేసిన వారిని నేరుగా కలిసి సమస్యను తెలుసుకోవడంతో పాటు పరిష్కరించే వీలుంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వెంకటయ్య, ఆర్ఐ రాకేశ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ గోవింద్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: CHEVELLA
O.S. No. 132 OF 2022

Between:
Sooti Shankaramma and others ...**Plaintiffs**
And
Gaddamedi Dayanand Goud and others ....**Defendants**

To,
1. Sri. Earamolla Shankaraiah, S/o. Ramaiah, Aged about 34 years, Occ: Agriculture
2. Sri. Earamolla Sathaiah, S/o. Ramaiah, Aged about 32 years, Occ: Agriculture.
3. Sri. Earamolla Vittalaiah, S/o. Ramaiah, Aged about 30 years, Occ: Agriculture R/o. Kistapoor Village, Chevella Mandal, Ranga Reddy District.
4. M. Vijaya Bhaskar Reddy, S/o. Late. Malla Reddy, Aged about 50 years, Occ: Agriculture, R/o. Chevella Village & Mandal, R.R. District.
5. Sri. S. Balwanth Reddy, S/o. S. Venkat Reddy, Aged about 58 years, Occ: Agriculture, R/o. Kandawada Village, Chevella Mandal, R.R. District.
6. Sri. K. Malla Reddy, S/o. K. Ram Reddy, Aged about 64 years, Occ: Agriculture, R/o. Kammeta Village, Chevella Mandal, R.R. district.
7. Sri. D. Sridhar Reddy, S/o.D. Narsimha Aged about 45 years, Occ: Agriculture, R/o. H.No. 1-37, Chevella Village, Chevella Mandal, Ranga Reddy District.
8. Sri. G. Chandra Shekar Reddy, S/o. G. Narsimha Reddy, Aged about 43 years, Occ: Agriculture, R/o. H.No. 8-7/5, Chevella Village, Chevella Mandal, Ranga Reddy District, Telangana State.
9. Sri. Marpally Krishna Reddy S/o. M. Gopal Reddy, Aged about 43 years, Occ: Business, R/o. H.No. 8-7/1, Chevella Village, Chevella Mandal, R.R. District.
10. Sri. Mangali Venkatesh, S/o M. Balraj, Aged about 40 years, Occ: Business, R/o. H.No. 2-97, Sri Sai Nagar Colony, Chevella Village, Chevella Mandal, R.R. District.
11. Sri. Kavali Buchaiah, S/o. K. Ramaiah, Aged about 50 Years, Occ: Agriculture, R/o. H.No. 6-55/1, Kistapur Village, Chevella Mandal, R.R. District.
12. Sri. Marpally Krishna Reddy S/o. M. Gopal Reddy, Aged about 43 years, Occ: Business, R/o. 8-7/1, Chevella Village, Chevella Mandal, R.R. District.
13. Sri. Krishna Reddy Peta Manik Prabhu, S/o. Late. K. Laxmi Narayana, aged about 46 Years, Occ: Business, R/o. H.No. 9-1-1-/B/113, Defense Colony, Langer House, Hyderabad, Telangana State.
14. Mr. Mohammed Abdul Baqul, S/o. Mohammad Abdul Khader Fida, aged about 44 years, Occ: Business, R/o. Flat No. # 1018, Avalon, Khadar Bagh, Nanal Nagar, Hyderabad, Telangana State.

NOTICE

Please take notice that the above named Plaintiffs have filed above suit for partition against above defendants and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon' ble court on 18-03-2024 at 10.30 AM, either in person or through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court//
Sd/- **T.ASHOK,** Advocate
H.No. 7-32/1, Sai Nagar Colony, Pedda Amberpet, Abdullapurmet, Ranga Reddy District, **Ph: 9848267060**

గాలికుంటు నివారణకు టీకాలు తప్పనిసరి

టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్, మార్చి 1 : పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీని వెటర్నరీ ఏడీ నోవా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. పశువులకు సీజనల్‌గా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఇచ్చే టీకాలను పశువులకు ఇప్పించాలని తెలిపారు. వెటర్నరీ ఏడీ నోవా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హస్నాబాద్ వెటర్నరీ వైద్యుడు రియాజ్ అహ్మద్‌తో పాటు సిబ్బంది వెంకటయ్య, శేఖరయ్య ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

178 మూగజీవాలకు టీకాలు

పెద్దేముల్, మార్చి 1 : మండల కేంద్రంలో శుక్రవారం 178 మూగజీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి వెంకట్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే వాటిలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యాలు కుంటుపడతాయని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, వ్యాధి సోకిన ఆవుల, గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శేఖర్, చంద్రశేఖర్, ఇమ్రాన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన

గిరిజన యువకుడు

కులకచర్ల, మార్చి 1: కులకచర్ల మండలానికి చెందిన గిరిజన యువకుడు నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. కులకచర్ల మండలం టేకుల తండా పేద కుటుంబానికి చెందిన గిరిజన యువకుడు భరత్ కుమార్ ప్రభుత్వం నిర్వహించిన వివిధ ఉద్యోగాల్లో నాలుగింటికి ఎంపికై శభాష్ అనిపించాడు. తెలంగాణ గురుకుల నియామక పరీక్షలో సత్తా చాటాడు. పీజీటీ బయోసైన్స్‌లో రాష్ట్ర స్థాయి 71వ ర్యాంకుతో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. టీజీటీలో జనరల్ సైన్స్, టీజీటీ బయోలజీలో కూడా ఎంపికయ్యాడు. నిన్న గురువారం విడుదలైన జేఎల్ ఫలితాల్లో జువాలజీ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. నాలుగు ఉద్యో గాలకు ఎంపికైన భరత్‌కుమార్‌ను తల్లిదండ్రులతో పాటు పలువురు బంధు మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.

బెదిరించి డబ్బులు వసూలు..

ఆరుగురిపై కేసు నమోదు

ఎస్సీ నంద్యాల కోటి రెడ్డి

వికారాబాద్, మార్చి 1 : విలేకరులం అని బెదిరించి డబ్బులు వసూలు చేసిన వారిపైన కేసు నమోదు చేసినట్లు వికారాబాద్ జిల్లా ఎస్సీ నంద్యాల కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నవాబు పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లం అని చెప్పి ఒక అంగన్వాడీ టీచర్‌ను, ప్రైమరీ స్కూల్ టీచర్‌ను బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు వచ్చిందని, ఈ మేరకు ఆరు గురు వ్యక్తులపైన నవాబు పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కలప లారీ సీజ్

కులకచర్ల, మార్చి 1 : అనుమతి లేకుండా అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. మంచాల మండల కేంద్రానికి చెందిన కొర్ర హన్మంతు అనే వ్యక్తి ఇప్పాయిపల్లి గ్రామ సమీపంలో గురువారం రాత్రి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా లారీలో కలపను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోవాలి

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, మార్చి 1: రౌడీషీటర్లు చెడు ప్రవర్తనను మార్చుకొని సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వికారాబాద్ సీఐ నాగరాజ్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రౌడీ షీటర్లు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలను బెదిరించినా.. కబ్జాలకు పాల్పడినా.. ఇంకా ఏమైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. నేరాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు అధికారుల నిఘా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర

బొంరాస్‌పేట, మార్చి 1 : మండలంలోని ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన 25 మంది శివస్వాములు శుక్రవారం శ్రీశైలం పుణ్య క్షేత్రానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. ఉదయం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వాములు ఇరుముడి పూజలు నిర్వహించారు. అనంతరం కాలినడకన శ్రీశైలానికి తరలి వెళ్లారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ధ